# హోం మంత్రిని కలిసిన ఇస్కాన్ ప్రతినిధులు

రాష్ట్ర హోం మరియు కార్మిక శాఖ మంత్రి నాయిని నరసింహారెడ్డిని ఇస్కాన్ (ఇంటర్ నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణా కాన్షియస్ నెస్) ప్రతినిధులు శుక్రవారం నాడు సచివాలయంలో కలిసారు. వర్షాలు విరివిరిగా కురిసేందుకు తాము హరినామ సంకీర్తనలు  పెద్ద ఎత్తున చేయనున్నామని అందుకు అనుమతి కావాలని కోరారు. హైదరాబాద్ మరియు ఇతర ప్రాంతాలలో శ్రీకృష్ణుని పేరిట పూజలు చేసేందుకు పోలీసు శాఖకు తగిన సూచనలు ఇవ్వాలని కోరారు. హోం మంత్రి స్పందిస్తూ వర్షాల కోసం హరినామ సంకీర్తనలు చేయడం వలన తమకు ఎలాంటి అభ్యంతరం లేదని పోలీసు అధికారులు సహకరిస్తారని తెలియజేశారు. వైష్ణవన్ గరి సేవకా దాస్ , లీలా పారాయణ దాస్, పూర్ణ బ్రహ్మ దాస్, రాదా క్రిష్ణ ప్రసాద్ దాస్ తదితర ఇస్కాన్ ప్రతినిధులు హోం మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.